01ATP08F_01ATP08F.qxd 08-06-2025 PM 11:41 Page 1

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 09 జూన్ 2025 పేజీలు : 04


## మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగితే రోడ్డుపైకి లాగుతారా ప్రకాష్ రెడ్డి ఇదేం సంస్కృతి

- బాలిక అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు దుర్మార్గులు చేసిన సంఘటన ఇది - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, మే 8, ప్రభాతవార్త బ్యూరో**

రామగిరి మండలంలో ఒక మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగితే.. ఆ విషయాన్ని రోడ్డుకెక్కేలా చేస్తున్నారని ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత బాలికకు ఫోన్‌లో పరామర్శించి.. ధైర్యం చెప్పారు. బాధిత బాలిక తల్లితో కూడా ఎమ్మెల్యే సునీత మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆ బిడ్డకు జరిగిన సంఘటన అత్యంత బాధాకరమన్నారు. వెనుకబాటు తనం, సరైన పర్యవేక్షణ లేకపోవడం.. బాలిక అమాయకత్వం వంటి అంశాలను ఆసరాగా చేసుకున్న కొందరు దుర్మార్గులు చేసిన సంఘటన ఇది అన్నారు. అయితే ఆ విషయాన్ని పదే పదే ప్రస్తావిస్తూ.. పార్టీలకు ఆపాదిస్తూ ప్రకాష్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు రాక్షసానందం పొందుతున్నారన్నారు. బాలిక ఎవరు.. సంఘటన ఎలా జరిగిందన్నది పదే పదే మీడియా ముందు ప్రస్తావిస్తూ రాజకీయం చేస్తున్నారన్నారు. పైగా దళిత ఎమ్మెల్యేలు ఎందుకు స్పందించడం లేదంటూ కులాలను కూడా లాగే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని అరెస్టులు చేస్తున్నారని.. ఇందులో వైసీపీ వారు కూడా ఉన్నారని దానికి ప్రకాష్ రెడ్డి ఏం సమాధానం చెబుతారన్నారు. అదే మీ ఇళ్లలో అమ్మాయిలకు ఇలా జరిగితే.. ఇంత బహిరంగంగా మాట్లాడుతారా అంటూ నిలదీశారు. ఆ రోజుల్లో ధర్మవరంలో మహిళలు ఒక భయానక పరిస్థితుల్లో ఉంటే.. ధైర్యంగా నిలబడింది పరిటాల కుటుంబమని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఈ బాలిక విషయాన్ని ప్రభుత్వం, పోలీసులు చాలా సీరియస్ గా తీసుకున్నారని వివరించారు. బాలికకు ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని.. దోషులను కఠినంగా శిక్షిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు నీచ రాజకీయాలు మాని.. ఆబాలికకు అండగా నిలబడాలని.. అందరం ఆ కుటుంబానికి ధైర్యం చెప్పాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## ప్రజలకు బటన్ నొక్కి ఉంటే II స్థానాలే ఎందుకు ఇచ్చారు జగన్

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**అనంతపురం సిటీ, జూన్ 8 ప్రభాతవార్త**

వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలకు కరెక్టుగా బటన్ నొక్కి ఉంటే మీకు ఎందుకు 11 స్థానాలు ప్రజలు ఇచ్చారని, మాజీ సీఎం, వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని బిజెపి ఎమ్మెల్సీ సోము వీ ర్రాజు ప్రశ్నించారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మద్యం కేసులపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చుట్టూ ఉన్నవారిని అరెస్టు చేస్తున్నా నాకే మీ తెలియదని మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అంటున్నారన్నారు. వైసిపి పాలనలో భూంభూం బీర్లు ఎవరు తయారు చేశారని, ఎవరు మార్కెట్‌లోకి తెచ్చారని ఆయన ప్రశ్నించారు. దేశమంతా డిజిటల్ పేమెంట్ నిర్వహిస్తుంటే ఏపిలో మాత్రం వైసిపి పాలనలో మద్యం షాపులలో ఎందుకు నగదు లావాదేవీలను చేశారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా తిరుమల ప్రసాదంలో తయారైన నెయ్యి సరైనదేనా అని ఆయన ప్రశ్నించారు. డాల్డా, పామాయిల్‌తో తయారు చేసిన దానిని నెయ్యి అంటారా అని ఆయన పేర్కొన్నారు. రూ.420లకే నెయ్యి కొనుగోలు చేశారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా పేదల ఇళ్ల స్థలాల కొనుగోలు కోసం చేసిన భూములలో అనేకక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, తక్కువ ధరకు కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు భూములు కొనుగోలు చేసి అత్యధిక ధరకు ప్రభుత్వానికి అమ్మారని ఆయన ఆరోపించారు. వైసిపి పాలనలో అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయని, నేడు కూటమి పాలన ఏడాది పాలనపై ప్రభుత్వం ఫెయిల్ అయిందని విమర్శలు చేస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి పాలనలో అనేక తప్పులు చేసి నేడు ప్రతిపక్ష హోదా ఏ విధంగా అడుగుతారని బిజెపి ప్రశ్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, బిజెపి నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, గుడిసె దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.


సప్తగిరి విద్యా సంస్థలు

కంచి కామాక్షి కళ్యాణమండపం వెనుక, పరిగి రోడ్, హిందూపురం

INTER: EM/TM MPC, BiPC, MEC,CEC, HEC

: Degree: EM: Bsc computer's, Botany, B.Com computer's, BBA ,BCA, BA

: PG : MBA, MCA

అడ్మిషన్లు ప్రారంభమైనవి

సంప్రదించండి : 9441576150, 7989222867, 9966512892,7780555381

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ, సంచలనాత్మక వార్తా కథనాలు ప్రచురిస్తూ, ప్రజల మన్ననలు పొందిన వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

APIIC The Future is Here

APIIC పుట్టపర్తి జోన్ అధికారులు, సిబ్బంది


## యోగా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 8 ప్రభాతవార్త

యోగా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అనంతపురం నగర శివారులోని శిల్పారామంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ కుటుంబ సభ్యులు, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా అధికారులు పాల్గొన్నారు. పాల్గొన్న వారి చేత యోగా మాస్టర్లు యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా మాసంలో భాగంగా జిల్లాలో వున్న నాలుగు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటైన శిల్పారామంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిల్పారామం లోని ముఖ్యమైన మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తనతో పాటు గ్రామస్థాయి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారన్నారు. తిరిగి తాడిపత్రి లోని శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయం ఆవరణలో యోగా కార్యక్రమం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి. దేవి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్‌బాబు, నగరపాలక సంస్థ కమీషనర్

యోగాంధ్రలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బాలస్వామి, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, డిఎల్‌డిఓ లలితాబాయి, తహశీల్దార్ హరికుమార్, ఆయుష్ అధికారులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ లాల్యా నాయక్, యోగా గురువు కృష్ణవేణి, వివేకానంద యోగ సెంటర్ గురువు వై. ఆంజనేయులు, యోగ సెంటర్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాయదుర్గం అభివృద్ధికి బలమైన పునాది వేస్తాం

- అధికారం ఓ బాధ్యత... ఛాలెంజ్ గా నిర్వర్తిద్దాం - ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి అసలు సిసలు చిరునామాగా మార్చుద్దాం

- రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు.

వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో పాల్గొని ప్రసంగిస్తున్న శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు.

**రాయదుర్గం జూన్ 08 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి బలమైన పునాధులు వేస్తామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ధీమా వ్యక్తంచేశారు ప్రజల సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృ ద్ధికి అసలు సిసలు చిరునామాగా మార్చుతామని హామీ ఇచ్చారు. రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కాలవ మాట్లాడుతూ... వైకాపా పాలనలో మితిమీరిన అప్పుల ఊబిలోకి కూరుకుపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలెక్కించటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహరహం శ్రమిస్తున్నారన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ఆశీస్సులతో రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణ పనులు వేగమ ందుకొన్నాయన్నారు. అదే విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముం దుకు తీసుకెళ్లటానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణ వ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. కేంద్రం నుండి అందే ఆర్థిక సంఘం నిధులు నేరుగా వాడుకొనే స్వేచ్ఛ గ్రామ పంచాయ తీల కు ఇవ్వటం జరిగిందన్నారు. దాంతో గ్రామీణ ప్రాంతాలకు నూతన జవస త్వాలు అందించినట్లు అయ్యిందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో విద్య వ్యవస్థలో సమూల మార్పులు చోటు చేసు కొంటున్నా యన్నారు. ఒకే సారి 16347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత ఆయనది మెచ్చుకొన్నారు. పేదలకు మెరుగైన విద్య అందించాలనే తపనతో పనిచేస్తున్నారన్నారు. ప్రజలిచ్చిన అధికారాన్ని ఓ బాధ్యతగా రాష్ట్రానికి సేవ చేయాలనే తపనతో నిరంతరం పనిచేస్తున్నా రన్నారు. వారందరి స్ఫూర్తితో రాయదుర్గం ప్రాంతాభివృద్ధికి మనమంతా కలసికట్టుగా పని చేయాలన్నారు. తనపై నమ్మకంతో రాయదుర్గం ప్రజలు గత ఎన్నికల్లో అఖండ మెజార్టితో గెలిపించారన్నారు. వారి విశ్వాసానికి సర్వదా కృతజ్ఞతతో రాయదుర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి పూర్తి సమ యాన్ని కేటాయిస్తామన్నారు.

ప్రజల పట్ల నిబద్ధత, బాధ్యతతొ పాటు ప్రజలకోసం చేయాలనే తపన తనకుందన్నారు. వైకాపా పాలనలో ఆగిపో యిన అభివృద్ధిని తిరిగి పునః ప్రారంభించి రాబోయే నాలుగేళ్లలో వాటి ఫలితాలు అందేలా శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. ముఖ్యంగా బిటిపి ప్రాజెక్టు కు క్రిష్ణ జలాల తరలింపుతో పాటు ఆవులదాట్ల, మళ్యం ఉప కాలువ ద్వార వేలాది ఎకరాలు సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకొన్నా నన్నారు. అందుకు అవసరమైన పనుల కోసం ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులతో చర్చించి అనుమతులు పొందటం జరిగిందన్నారు. త్వరలో ప్రధాన్యత క్రమం లో ఒక్కోటి చేపట్టడం జరుగుతుందన్నా రు. ఈ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లిస్తున్నామన్నారు. ఇంకా కొందరికి త్వరలో పరిహారం అందుతుందాన్నారు. ఆగిన రైల్వే బ్రిడ్జిలు పూర్తి చేయటానికి ఢిల్లీ కి వెళ్లి పెద్దలలో కలసి వచ్చామ న్నారు. ఆ పనులు కూడా పూర్తి చేయిస్తామని చెప్పారు. అతి ముఖ్యమైన తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ పనులకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు ను ఒప్పించి రూ. 35కోట్లు మంజూరు చేయించామన్నారు. ఆగిపో యిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని రాయదుర్గం ప్రాంతానికి ఇవ్వాలని విన్నా నించగా ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమై న తాగునీరు అందేలా పనులు చేయిస్తామన్నారు. ఇలాంటి ఎన్నో పనులు రాబోయే రోజుల్లో పూర్తి చేసుకోటానికి సంబంధిత మంత్రులు, ఉన్నతాది కారులతో పదేపదే సంప్రది స్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో నెరవేర్చుతూ వస్తోందన్నారు. అధికారంలో రాగానే పెన్షన్ రూ 4వేలకు పెంచామన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఈ నెలలో ప్రారంభి స్తారన్నారు. ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిం చారు. వ్యవసాయదారులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో వ్యవసా య మార్కెట్ కమిటీ కీలక బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజలు ఇచ్చిన చక్కటి అవకాశాన్ని రైతుల బాగుకోసం ఉపయోగించాలన్నారు. కమిటీలో అందరూ రైతు కుటుంబాల నుండి వచ్చిన వారిని నియమిచమన్నారు. కూటమి పార్టీలకు చెందిన బీజేపీ, జనసేనా పార్టీల నుండి డైరక్టర్ల ను నియమిం చమన్నారు. అందరూ కలసికట్టుగా రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే కాలవ సీనన్న తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను రైతు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ హనుమంతు రెడ్డి పేర్కొన్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన తనకు ఈ పదవి దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పార్టీ కోసం కష్ట పడ వారికి తప్పక భవిషత్ ఉంటుందని గుర్తుచేశారు. నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి టిడిపి అనంతపురం అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, బిజెపి నాయకులు అంకాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జనసేనా నాయకులు మంజునాథ్ గౌడ్, రాఘవేంద్ర, కూటమి పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.

# అనంతపురంలో దారుణం

## - ఇంటర్ విద్యార్థిని దారుణ హత్య

- పెట్రోల్ పోసి కాల్చి వేసిన దుండగులు
- ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని విద్యార్థి తల్లి ఆవేదన
- తప్పి పోయిన రోజే కేసు నమోదు చేశామంటున్న సిఐ రాజేంద్రనాథ్ యాదవ్

**అనంతపురం, జూన్ 8 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలో దారుణం జరిగింది. ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థినిని తీసుకెళ్లి పెట్రల్ పోసి తగలబెట్టారు. బీరు బాటిల్స్‌తో కొట్టి హత్య చేశారని అనుమానాలు ఉన్నాయి. అనంతపురం నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన తన్మయ అనే విద్యార్థిని దారుణంగా హత్యకు గురి కావడం నగరంలో సంచలనంగా మారింది. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందని, నా కూతురు పలానా వారే కిడ్నాప్ చేసి ఉంటారని అనుమానం ఉన్న వ్యక్తుల పేర్లను ఇచ్చినప్పటికీ పోలీసులు స్పందించ లేదని తక్షణమే స్పందించి ఉంటే నా కూతురు నాకు దక్కేదని విద్యార్థిని తల్లి కన్నీరు మున్నీరుగా ఏడుస్తోంది. వివరాల్లోకి వెళ్తే అనంతపురం నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన తన్మయ నగరంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. ఈ నెల 4వ తేదిన విద్యార్థిని తన్మయ తప్పిపోయింది. మిస్సింగ్‌కు గల కారణాలు తెలియకపోవడంతో తన్మయ తల్లిదండ్రులు 4వ తేదినే అనంతపురం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే తన్మయ ఆనవాళ్లు దొరకడం లేదు. ఈ నేపథ్యంలో ఆదివారం రోజు అనంతపురం జిల్లా కూడేరు మండలం శివారులోని ప్రముఖ ప్రైవేట్ స్కూల్ సమీపంలో తన్మయ శవమై కనిపించింది. దీంతో సంఘటన స్థలంలో తన్మయ మృతదేహాన్ని పరిశీలిస్తే దుండగులు దారుణంగా, పైశాచికంగా వ్యవహరించినట్లు అర్థమవుతోంది. బీరు సీసాలతో కొట్టి పెట్రోల్ పోసి కాల్చి వేసినట్లు తెలుస్తోంది. నగరంలోని వివేకానంద కాలనీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న తన్మయను దుండగులు దారుణంగా హత్య చేయడం విద్యార్థుల కళ్లల్లో ఆందోలన కనిపిస్తోంది. ఒకరిపై అనుమానం ఉందని విద్యార్థిని తల్లిదండ్రులు చెప్పినప్పటికీ పోలీసులు పట్టుకోలేదని, ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆ విద్యార్థిని తల్లిదండ్రులతోపాటు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో వన్‌టౌన్ సిఐ రాజేంద్ర నాథ్ యాదవ్ స్పందిస్తూ విద్యార్థి తన్మయ కనపడటం లేదని 4వ తేదిన తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే అదే రోజు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. అనుమానితున్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని విద్యార్థిని ముగ్గురు యువకులతో పరిచయం ఉన్నట్లు సమాచారం ఉందని, వారి కోసం గాలిస్తున్నామన్నారు. ఒకరిని అదుపులోకి తీసుకున్నామని, మరో ఇద్దరి కోసం గలిస్తున్నట్లు ఆయన తెలిపారు. కూడేరు ప్రాంతంలో మణిపాల్ స్కూల్ వెనుకభాగంలో బీరు బాటిల్‌తో విద్యార్థి తల పగలగొట్టి హత్య చేశారని, ఈ హత్య సంఘటనలో ఎంత మంది ఉన్నారన్నది విచారణ తరువాత తేలుస్తుందని సిఐ తెలిపారు.

విద్యార్థిని మృతదేహం చిన్నాభిన్నమైన దృశ్యం, తన్మయ ఫైల్ ఫోటో

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ రాజేంద్ర యాదవ్

విలేకర్లతో మాట్లాడుతున్న విద్యార్థిని తల్లి

## బదిలీల్లో టీచర్ల అక్రమాలు వెలుగులోకి...!

- అక్రమంగా ఓల్డ్ స్టేషన్ పాయింట్లు వేసుకున్న వైనం - ఆధారాలతో సహా జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 8 ప్రభాతవార్త**

క్రమశిక్షణకు మారుపేరు టీచర్లు. అలాంటి కొందరు టీచర్లు బదిలీల్లో లబ్ది పొందడానికి అక్రమాలకు తెరలేపారు. స్పౌజ్ దుర్వినియోగంతో పాటు అక్రమంగా ఓల్డ్ స్టేషన్ పాయింట్లును దర్జాగా వేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖలో టీచర్ల బదిలీలు కొనసాగుతున్నాయి. ఈ బదిల్లీ కొందరు టీచర్ల అక్రమాలు రోజు రోజు వెలుగులోకి వస్తున్నాయి. అందులో విడపనకల్లు మండలం చీకలగుర్కి పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ టీచర్ నిమ్మల శ్రీనివాసులు స్పౌజ్ పాయింట్లుతో బుక్కరాయసముద్రం మండలంలోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఆయన భార్య నార్పల పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తుంది. నార్పల మండలంలో నాలుగు ఫిజికల్ సైన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ఆయన బికెఎస్ మండలం కొర్రపాడు ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. అంతే కాకుండా గణితం స్కూల్ అసిస్టెంట్ రమాదేవి స్పౌజ్ పాయింట్లు వినియోగించి బ్రహ్మసముద్రం మండలం భైరవసముద్రం ఎంపీపీఎస్‌కు పీఎస్ హెచ్ఎంగా బదిలీ అయ్యారు. ఆమె భర్త వెంకటరమణ శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పాముదుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు. స్పౌజ్‌ను వినియోగించినప్పుడు భర్త పనిచేస్తున్న మండలం లేదా పక్కన మండలంకు బదిలీ ఆప్షన్ పెట్టుకోవాలని. కానీ ఏకంగా జిల్లా దాటి ఆప్షన్ పెట్టుకొని బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగం చేశారు. అంతే కాకుండా ఓ మహిళా టీచర్ స్పౌజ్ పాయింట్లు వినియోగించి కదిరి నుంచి తనకల్లుకు బదిలీ అయ్యారు. ఆమె భర్త సోమందేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్నారు. ఆమెకు హిందూపురం గర్ల్స్ హైస్కూల్లో ప్రస్తుతం కూడా పోస్టు ఖాళీ ఉన్నప్పటికీ తనకల్లుకు బదిలీ అయ్యి స్పౌజ్‌ను దుర్వినియోగంకు పాల్పడింది. అలాగే హిందూపురంలోని ఇద్దరు ఎస్జీటీ టీచర్లు 2019 బదిలీల్లో స్పౌజ్ వినియోగించి తిరిగి ప్రస్తుత బదిలీల్లో కూడా స్పౌజ్ పాయింట్లు వినియోగించి బదిలీకి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. హవళిగి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న టీచర్ భర్త చిగిచెర్ల జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తూ గత నెల 31న రిటైర్డ్ అయ్యారు. కానీ ఆయన భర్త అయిన టీచర్ స్పౌజ్ పాయింట్లుతో దగ్గర స్థానాలకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అధికారులు ఆ పాయింట్లను తొలిగించారు. కానీ చర్యలు మాత్రం తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది.



### ఓల్డ్ స్టేషన్ పాయింట్లులో అక్రమాలు :

.ప్రస్తుత టీచర్ల బదిలీల్లో కొందరు దగ్గర స్థానాలు కోసం రావాల్సిన పాయింట్లు కంటే అదనంగా పాయింట్లు వేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. అందులో భాగంగా బత్తలపల్లి మండలం మాల్యవంతంలో పనిచేస్తున్న టీచర్ బి.రాజేశ్వరి 2021లో బదిలీ అయ్యారు. ప్రస్తుతం పోస్టు పోవడంతో ఆమెకు 14.75 పాయింట్లు రావాల్సి ఉంటే 24 పాయింట్లు వేసుకొని బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. అలాగే నార్పల మండలం ముగె తిమ్మంపల్లి ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ కె.సుంకన్న కూడా 36 పాయింట్లుకు బదులు 38 పాయింట్లు వేసుకున్నారు. నార్పల మండలం జంగంరెడ్డిపల్లి ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ బి.కుల్లాయి బాబు 36 పాయింట్లుకు గాను 38 పాయింట్లు వేసుకున్నారు. అలాగే ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్ల ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ బి.జి.ప్రమీల 13 పాయింట్లకు 31 పాయింట్లు వేసుకున్నారు. హిందూపురం పట్టణం

మిగతా 4లో...

### కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నా

## ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయడంలో జాప్యం ఎందుకు..?

- మాపై విమర్శలు మాని.. ఆర్డీటీ కష్టాలు తీర్చండి - రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి వెల్లడి..

పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 8 ప్రభాతవార్త బ్యూరో**

ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ కోసం తెలుగుదేశం వారు విమర్శలు చేయడం మాని రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని, ఆర్డిటి పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నామని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆర్డిటికీ ఎఫ్ సిఎఆర్ఎ అనుమతులను రెన్యువల్ చేసే విషయంలో జాప్యం జరుగుతోందని ఆయన విమర్శించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర ఆదివారం శెట్టూరు మండలంలో కొనసాగింది. బచ్చేహళ్లి నుంచి ప్రారంభమై లక్ష్మంపల్లి వద్ద ముగిసింది. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ నేత ఉమామహేశ్వర నాయుడు, పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్డీటీ ఇక్కడి పేదల జీవితాలతో ముడిపడి ఉన్న సంస్థ అని తెలిపారు. తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్ర రాజకీయ లబ్ధి కోసం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రకు అన్ని రాజకీయ పక్షాలు కలిసిరావాలని కోరారు. ఆర్డీటీ సంస్థ ఇబ్బందుల్లో ఉంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీ హయాం నుంచే ఆర్డీటీకి ఇబ్బందులు ప్రారంభం అయ్యారని తమపై విమర్శలు చేయడంపై అనంత వెంకటరామిరెడ్డి ధీటుగా బదులిచ్చారు. వైసీపీ హయాంలో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ విషయంలో

మిగతా 4లో...

## మాన్యువల్‌గా కౌన్సిలింగ్ నిర్వహించాలి

ఎంఈఓ కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**హిందూపురం టౌన్ జూన్ 08 ప్రభాతవార్త**

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదివారం ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం ఎంఈఓ గంగప్పకు వినతిపత్రం అందజేశారు. ఐక్యవేదిక ఉపాధ్యాయులు అంజన మూర్తి మాట్లాడుతూ మాట్లాడుతూ ఆన్లైన్ నందు 2000 నుండి 3000 వరకు పాఠశాలలను ఎంపిక చేసుకోవడం కష్టమైనటువంటి పని అని దీని ద్వారా ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రత్యక్షంగా ఖాళీలను ఎంపిక చేసుకోవడం సులువతరమైనటువంటి మార్గం కావున ప్రభుత్వం వెంటనే సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రత్యక్ష పద్ధతిలోనే బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కమిషనర్ ఇచ్చినటువంటి హామీ మేరకు మానువల్ గానే బదిలీలు నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, నారాయణస్వామి, గురు రాజారావు, సలీం భాష, షామీర్ భాష, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్, మోహన్ కుమార్, ఆంజనేయులు, నరసింహమూర్తి, రవీంద్ర, చెన్నకేశవులు, అనిల్ కుమార్, మల్లికార్జున, శివ, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటోనగర్‌లో నాగులు ప్రతిష్ట

**హిందూపురం టౌన్ జూన్ 08 ప్రభాతవార్త**

ప్రతిష్టించిన నాగులు

హిందూపురం పట్టణంలోని ఆటో నగర్ లో ఆదివారం అశ్వర్థకట్ట, నాగులను ప్రతిష్టించారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోనగర్ నందు అశ్వత్థకట్ట, నాగుల ప్రతిష్ట ఏర్పాటు చేయడం సంతోషించేదగ్గ

అన్న ప్రసాదం వడ్డిస్తున్న రమేష్ రెడ్డి తదితరులు

విషయమని ఈ కార్యక్రమంలో పాల్గొనడం కూడా తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను ఆయన పంపిణీ చేశారు. నాగుల కట్ట కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శంకరప్ప, లక్ష్మయ్య, శ్రీనివాసులు, వెంకట రాములు, లింగారెడ్డి, రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాబురెడ్డి మృతి వైసీపీకి తీరని లోటు

**కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి జగన్ పరామర్శ**

**హిందూపురం జూన్ 8 ప్రభాతవార్త**

వైస్ఆర్సిపి సీనియర్ నేత చల్లపల్లి బాబురెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం బాబురెడ్డి కుటుంబ సభ్యులకు జగన్ ఫోన్ చేసి పరామర్శించారు. ఈ సంద ర్భంగా బాబురెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత నేత కుటుంబానికి వైఎస్ఆర్సిపి ఎప్పుడూ అండగా ఉంటుందని అధైర్య పడవద్దని జగన్ భరోసా ఇచ్చారు

జగన్, పెద్దిరెడ్డిలతో బాబురెడ్డి(ఫైల్ ఫోటో)

## వికసిత్ కృషి సంకల్పంపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం జూన్ 8 ప్రభాతవార్త**

మండల పరిధిలో గౌడనకుంట ఉన్నత పాఠశాల సమీపంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం పై ఆదివారం రైతులకు అవగాహన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మంజునాథ్, స్థానిక నాయకులు నాగోసపల్లి మంజునాథ్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచ్ సదానంద్ గౌడ్, చెరువు సంఘం చైర్మన్ నరసింహమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ క్రింద రైతులు పంటలు సాగు చేయడానికి ప్రారంభిమ వుతున్న తరుణంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించడానికి ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కృషి మందన్ యోజన పథకాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా రైతులు సూచన సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అసిస్టెంట్ రమ్య, శంకర్ గౌడ్ మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు,డీలర్ జయరామప్ప, మంజు యాదవ్, తిమ్మరాజు గంగాధర్ ఆనిమేటర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వ విద్యార్థులు ఒకచోట చేరిన దృశ్యం

**ఆత్మకూరు, జూన్ 8 ప్రభాతవార్త**

ఆత్మకూరులో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన 1997-1998 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు తమ ఆత్మీయ సమ్మేళన వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 27 సంవత్సరాల కిందట 10వ తరగతి చదివిన వారు ఒకచోట చేరడంతో తిరిగి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గత స్మృతులు, తీపి జ్ఞాపకాలు, పరస్పరం గుర్తు చేసుకుని ప్రస్తుతం వారు స్థిరపడ్డ వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు.

## ఇంటర్మీడియేట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీవేంకటేశ్వరజూనియర్ కళాశాల

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

**మడకశిర జూన్ 08 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం వెలువడిన ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో నిలిచారు. శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు ఫలితాల్లో అసాధారణ ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు ఎంపిసి గ్రూపులో బి.సి నయనశ్రీ, ఆర్.నర్తన, మరియు ఎస్.ఎండి.యాసిర్ లు 465 మార్కులు, ఆర్.సాహితి, ఎస్.యమున, ఆర్.ప్రశాంత్ మరియు బిఎస్.హేమంత్‌రాజ్‌లు 464 మార్కులు, బైపిసి గ్రూపులో 440 మార్కులకు ఎం.నిఖితకు 432 మార్కులు, ఎం.సహనకు, టి.సుకన్యకు 431 మార్కులు, సిఈసి గ్రూపులో 500 మార్కులకు వి,హరిక 486, జి.పావని 484, ఏ.సంధ్య 483 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అంతటి అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రత్యేకంగా కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్‌కు అధ్యాపకులకు విద్యార్థుల తల్లితండ్రులు కృతజ్ఞతలు మరియు ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్కాలర్‌షిప్‌కు భవిత, సానియా ఎంపిక

**- ప్రతిభ చూపిన పాలసముద్రం విద్యార్థులు**

**గోరంట్ల, జూన్ 8 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని పాలసముద్రం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.భవిత, జి.సానియా 2024 ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అద్భుత ప్రతిభ చూపి ఏటా 12 వేల రూపాయల చొప్పున 4 సంవత్సరాల పాటు ఉపకార వేతనం అందించే ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన కుంచం రాధారమణ, ఈశ్వరప్ప, ఇందిరారమణి, ఇతర ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు మంజుల, నూతన ప్రధానోపాధ్యాయులు రామాంజులు ప్రశంసించారు. విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరికి రోజువారి పనుల్లో యోగా ఒక భాగం కావాలి

**-ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలి**

**- యోగాంధ్ర కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ**

యోగా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ,పట్టణ ప్రజలు

**గోరంట్ల, జూన్ 8 ప్రభాతవార్త**

ప్రస్తుత సమాజంలో రోజురోజుకు మనం తినే కలుషిత ఆహారం వల్ల రోగాలు పెరిగిపోతున్న తరుణంలో యోగాతో మంచి ఆరోగ్యం సాధించవచ్చని పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని గోరంట్ల పట్టణంలోని మాధవరాయ దేవస్థానం ఆవరణంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీఓ సువర్ణ పాల్గొని ప్రజలకు యోగపై మరింత అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకోవాలని, అప్పుడే రోగాల బారి నుండి మనం బయటపడే అవకాశాలు వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు సురేష్‌కుమార్ హాజరైన వారితో యోగాసనాలు చేయించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచు సరోజానాగేనాయక్, కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్‌కుమార్‌నాయక్, విఆర్ఒలు అశోక్‌కుమార్, అనిల్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగరాణి, ఎస్పివిఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం, మండల విద్యాశాఖ అధికారి జాన్‌రెడ్డప్ప, కట్ట నారాయణ, అంగన్‌వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం దుస్తుల పంపిణీ

వస్త్ర దానం చేస్తున్న ఎస్ఎల్ఎన్ నిర్వాహకులు దృశ్యం

**అమరాపురం జూన్ 8 ప్రభాతవార్త**

అమరాపురం మండలం కేంద్రం నందు వున్న ఎస్ఎల్ఎన్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకులు పురుషోత్తం చేతుల మీదగా మడకశిర పట్టణం లోని శ్రీ తులసీదామ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం, దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. అదేవిధంగా వృద్ధులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమం అవరణము లో కంప్యూటర్ శిక్షణ కేంద్రంనిర్వాహకులతో పాటు శిక్షణలో పాల్గొన్న విద్యార్థుల సమక్షంలో మొక్కలను నాటు కార్యక్రమాన్ని వృద్ధాశ్రమం అవరణంలో , ఆశ్రమ నిర్వాహకుల సమక్షంలో మొక్కలు నాటారు. అదేవిధంగా వృద్ధాశ్రమానికి 15 ఎల్ఈడి బల్బులను విరాళంగా అందజేయడంతోపాటు వృద్ధులకు అన్నదానం చేశారు. ఆశ్రమ వ్యవస్థాపకుల సమక్షంలో ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలను ఎస్ఎల్ఎన్ కంప్యూటర్ వారిచే నిర్వహించడం ఆనవాయితి

## అమరాపురంను కరువు మండలంగా ప్రకటించండి

**వైకాపా మండల కన్వీనర్ త్రిలోకనాథ్**

**అమరాపురం జూన్ 8 ప్రభాతవార్త**

అమరాపురం మండలాన్ని ప్రభుత్వం పరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్ నాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా కూడా రైతులకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని, అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికంద లేని దుస్థితి నేడు నెలకొన్న కూడా ఎలాంటి చొరవలేదన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడైనా కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలన్నారు. అమరాపురం మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సత్వరమే అమలు చేయాలని, అమరాపురం మండలంలో రైతులు పడుతున్న కష్టాలను గుర్తించి అన్ని విధాలుగా రైతులను ఆదుకోవాలన్నారు.

త్రిలోకనాథ్

## నేడు షైనింగ్ స్టార్ అవార్డుల ప్రధానోత్సవం

**విద్యార్థుల ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం**

**టెన్త్ ,ఇంటర్ విద్యార్థులు మొత్తం 237 మంది ఎంపిక**

నిర్వహణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ దృశ్యం

**కొత్తచెరువు జూన్ 08 ప్రభాతవార్త**

టెన్త్, ఇంటర్ విద్యార్థులను అన్నివిధాలుగా ప్రోత్సహిం చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కొత్తచెరువు ధర్మవరం రోడ్డు వైపునున్న మైలేపల్లి విరుపాన్ చెరువు సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సోమవారం ఉదయం జరుగనున్న షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను విద్యాశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సభా వేదిక, సిట్టింగ్ ఇతరత్రా ఏర్పాట్లను పరిశీలించి అవార్డు ప్రధానం పనులకు సంబంధించిన విషయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులను మరింతగా ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఇందులో భాగంగా 2024 25 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా ఉత్తమ ప్రతిభ పటవాలు కనబరిచిన విద్యార్థులకు సోమవారం ఉదయం జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు, ఎంపీ తదితర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు అందించిఅభినందించడం జరుగు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల మరియు ఇంటర్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన వారిని ఖిషైనింగ్ స్టార్స్ఖి కార్యక్రమం ద్వారా సన్మానించి,పురస్కారం చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో 83. 33 శాతం అంతకు మించి మార్కులు సాధించిన వారిలో మండలం నుండి 6 మంది ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. 187 మంది పదో తరగతివిద్యార్థినివిద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోనిప్రభుత్వ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన 38 మంది విద్యార్థిని,విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్ రూ.20 వేల రూపాయలను చెక్ రూపంలో అందజేసి అభినందించడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్ణప్ప, ఏపీసీ దేవరాజ్ , ఏడి లాజర్, ఏడి శ్రీనివాసులు, ఎంఈఓ జాన్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోండి

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

**పుట్టపర్తి టౌన్, జూన్ 8, ప్రభాతవా ర్త**

మహిళలను కించపరిచి మాట్లాడిన సాక్షి ప్రతినిధి కొమ్మినేని శ్రీనివాసులు, కృష్ణంరాజు పై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అమరావతి రాజధాని వేశ్యల రాజధాని అంటూ మహిళలను కించపరిచే విధంగా ఛానల్ లో మాట్లాడడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా చర్చా వేదికలో మాట్లాడడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇంత దారుణంగా మహిళలను అసభ్య పదజాలంతో అవమానపరిచిన వారు బేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ అధ్యక్షురాలు పద్మావతి, కార్యదర్శి రామ తులసమ్మ, ఆర్ పి యు నాయకులు గంగమ్మ, లక్ష్మీ కుమారి, పుష్ప, ధరణి, గాయత్రి, శోభారాణి, భవాని, మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు దయ్యాల ఉమాపతి, గంగాధర్ నాయుడు, అమ్మినేని కేశవ నాయుడు, కోనంకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య


శ్రీరాములు ఫైల్ ఫోటో

**బత్తలపల్లి, జూన్ 8 ప్రభాతవార్త**

చేసిన అప్పులు తీర్చలేక, గ్రామంలో గౌరవంగా బతకలేక అవమానంగా భావించి ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరు గ్రామానికి చెందిన కాటమయ్య కుమారుడు సిరప్పగారి శ్రీరాములు(41) గత పది సంవత్సరాల క్రితం తన స్వగ్రామమైన ఈదుల ముష్టూరులో సుమారు రూ.12 లక్షల దాకా అప్పులు చేసినట్లు తెలిపారు. అప్పులు తీర్చలేక కోర్టు ద్వారా ఐపీ నోటీసులు అప్పులు ఇచ్చిన వారికి పంపినట్లు తెలిపారు. దీంతో అప్పులు కట్టలేక, అవమానంతో గ్రామంలో ఉండలేక పది సంవత్సరాల క్రితం గ్రామం వదిలి తమిళనాడు రాష్ట్రం చెన్నైకి వెళ్లి అక్కడే కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఐదు నెలల క్రితం చెన్నై నుంచి తిరిగి వచ్చి బత్తలపల్లిలోని తాడిపత్రి రోడ్డుకు గల బీసీ కాలనీలో ఉంటున్నట్లు తెలిపారు. శనివారం రాత్రి రామాంజినమ్మ తన ఇద్దరు కుమారులతో కలిసి మిద్దిపై పడుకొని ఉండగా శ్రీరాములు ఒక్కడే ఇంట్లో పడుకొని ఉండి మనస్థాపంతో ఇంటిలోని ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య రామాంజినమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## 10న పుట్టపర్తికి వైఎస్ షర్మిల రాక

**పుట్టపర్తి టౌన్, జూన్ 8, ప్రభాతవార్త**

రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈనెల 10న పుట్టపర్తికి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 10న స్థానిక సాయి ఆరామం అతిథి గృహంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇనయ తుల్లా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో షర్మిల పాల్గొంటారన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన చర్యలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలు, తదితర అంశాలపై విస్తృతస్థాయి చర్చలు జరిపి, పార్టీ నిర్మాణాలపై దిశ దశ నిర్దేశిస్తారన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రైతులు పంటల విషయంలో సస్యరక్షణ నీటి యాజమాన్యం పై అవగాహన తప్పనిసరి

రైతులకు అవగాహన కల్పిస్తున్నారు శాస్త్రవేత్తలు

**ధర్మవరం,మే 8, (ప్రభాతవార్త)**

రైతులు తమ పంటల విషయంలో సస్యరక్షణతో పాటు నీటి యాజమాన్యంపై తప్పక అవగాహన కలిగి ఉన్నప్పుడే పంటలు దిగుబడి తప్పక వస్తుందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గొట్లూరులో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని చింతలపల్లి, గొట్లూరు గ్రామాలలో చేపట్టడం జరిగిందని తెలిపారు.ఇందులో భాగంగా జాహ్నవి ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం రెడ్డిపల్లి వారు వేరుసెనగ, కంది, శెనగ, బత్తాయి పంటలలో వాటిలో వచ్చే చీడ పీడలు వాటి సస్యరక్షణ , నీటి యాజమాన్యం గురించి తెలిపారు. బి. చందన, కెవికె రెడ్డిపల్లి వారు, వారు అందిస్తున్న సేవలు, విత్తనాల లభ్యత, డ్రోన్ ద్వారా పిచికారి తదితర అంశాలను తెలియజేశారు. డా. రఘుకరన్ వారు కోళ్ల, పొట్టేల యాజమాన్య పద్ధతుల, తెలియచేశారు. డాక్టర్ శేఖర్ , వివో ధర్మవరం వారు పథకాల పై తెలియచేశారు. ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ధర్మవరం మండల వ్యవసాయ అధికారి భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని వాటితో పాటు పథకాలపై రైతులకు సూచించారు. హెచ్ ఓ. అమరేశ్వరీ ఉద్యానవన పథకాల, చిదపిడలపై పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం క్లస్టర్ ఇన్చార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి,నీటి సంఘాల ప్రెసిడెంట్ కాటమయ్య, నారాయణ, శాస్త్రవేత్తలు జాహ్నవి, ఏ ఆర్ ఎస్ రేకులకుంట, డా. రఘు కరణ్ , ఎల్ఆర్ఎస్ సిద్ధారాపురం, డా. శేఖర్ , వివో కందుకూరు, ఎస్ఎంఎస్. బి.చందన, ఎం ఏ ఓ శ్రీ ముస్తఫా, హెచ్ ఓ అమరేశ్వరీ, రౌతుసేవ కేంద్ర, సచివాలయం సిబ్బంది స్వాతి, అశ్విని, భార్గవ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బెస్త విద్యార్థులకు భీష్మ ప్రతిభ పురస్కారాలు

విద్యార్థులకు భీష్మ ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూన్ 08 ప్రభాతవార్త**

జిల్లా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో" భీష్మ" ప్రతిభా పురస్కారాల ప్రధానం కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 30 మంది పదవ తరగతి, మరియు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరములలో, అత్యుత్తమ మార్కులు సాధించిన బెస్త విద్యార్థినీ విద్యార్థులకు" భీష్మ" ప్రతిభా పురస్కారాలు శాలువ, మెమెంటో అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన బెస్త కులానికి విద్య తప్ప మరో మార్గం లేదని, సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో పూర్తిగా వెనకబడి ఉన్న మనం చదువుకోవడం ద్వారానే వాటిని అధిగమించవచ్చునని, తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు సంస్కారం బాధ్యతలు చెప్పాలని, టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించుకోవాలే గాని దాని వ్యమోహంలో పడి చదివును అశ్రద్ధ చేయకూడదని,ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరాలని, మోటివేట్ చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, చంద్రబాబు,నియోజకవర్గాల అధ్యక్ష,కార్యదర్శులు, గంగాధర్,నాగేంద్ర,రమేష్, నారాయణస్వామి, గంగప్ప, ఎర్రి స్వామి,శివ శంకర్,గురు ప్రతాప్,బి ఏ శ్రీనివాసులు, శేషాద్రి, శంకర్, చేపలహరి,వెంకీ,శ్రీనివాసులు,సురేష్,మల్లికార్జున,జయశంకర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్

**అనంతపురం రూరల్, జూన్ 08 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం కొడిమి గ్రామానికి చెందిన చిట్రా కొండమ్మ, చ

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు

ఓతూరు పరమేష్

అనంతపురం న్యూటౌన్, జూన్ 8 ప్రభాతవార్త

2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్స్ అవార్డు పేరుతో ఈ నెల9న ప్రోత్సాహ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రోత్సాహ కార్యక్రమంలో ఎక్కువ మందికి అవకాశం కల్పించకపోవడం చాలా దురదృష్టకరమైన విషయమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ పేర్కొన్నారు.

మొత్తం ఈ కార్యక్రమానికి 184 మందిని ఎన్నిక చేస్తే వారిలో ఎక్కువ శాతం మంది విద్యార్థులు కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన వారే ఉన్నారన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారులకు ప్రైవేట్ విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యాసంస్థలు అంటే ఎందుకు అంత ప్రేమ నీ సందర్భంగా ఎస్ఎఫ్ఐగా ప్రశ్నిస్తున్నా మన్నా రు. 2025 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కుల సాధించిన వారిలో ప్రభు త్వం షైనింగ్ స్టార్ పేరుతో ప్రభుత్వం అందజేస్తున్న అవార్డుల కార్యక్ర మం లో కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూల్స్, మున్సిపల్, జడ్పీ హై స్కూల్స్ మార్కులు సాధించిన విద్యార్థులు కనపడ లేదా అదేవిధంగా జిల్లాలో అత్య ధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గారు ఆహ్వా నించి ప్రత్యేక ప్రోత్సాహ కార్యక్రమం నిర్వహిం చినటువంటి విద్యార్థులను ఎందుకు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ కార్యక్రమానికి ఎంపిక చేయలేదని అని సందర్భంగా సూటిగా జిల్లా విద్యా శాఖ అధికారులను ప్రశ్నిస్తు న్నాం ఇప్పటికైనా విద్యా శాఖ అధికారులు మరొకసారి పున పరిశీలన చేసి ప్రభుత్వ పాఠశాల అత్యధిక మార్కులు సాధిం చిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సాహ కార్యక్రమం నిర్వ హించాలి భవిష్యత్తులో పేద మధ్యతరగతి వెనకబడిన విద్యా ర్థులకు భవి ష్యత్తులో ఉన్నతమైన చదువులకు వెళ్లడానికి ప్రోత్సాహ కార్యక్రమం నిర్వ హించాలని అదేవిధంగా విద్య శాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సం స్థలపై ఉన్నటువంటి ప్రేమను తగ్గించుకోవాలని సైనింగ్ స్టార్స్ విద్యా ర్థులు ఎంపిక చేసినటువంటి అంశంపై సమగ్రమైన విచారణ చేయాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు.

## పంటల సాగులో రైతులు వైవిధ్యతను పాటించాలి
### - రేకులకుంట వ్యవసాయ శాస్త్ర వేత్త డా.నారాయణస్వామి

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్ర వేత్తలు

శింగనమల, జూన్ 8 ప్రభాతవార్త

రైతులు పంటల సాగులో వైవిధ్యతను పాటించాలని రేకుల కుంట వ్యవసాయ శాస్త్ర వేత్త డా.నారాయణస్వామి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాచేపల్లి, నాయినవారిపల్లి గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో నిర్వహించే మందులకు స్వస్తి చెప్పి పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని వ్యవసాయ శాస్త్ర వేత్త డా.నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మన భారత ప్రధాని నరేంద్రమోదీ దేశంలోని 700 జిల్లాల్లో 2వేల కంటే ఎక్కువ శాస్త్రీ బృందాలు గ్రామాల్లో పర్యటించి నూతన సాంకేతిక, కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాలపై సమాచారం నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాలపై పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. పంటల సాగులో అనువైన విత్తనాఉల, వాతావరణ పరిస్థితులలో తీసుకోవాల్సిన ఆగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం తదితర అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయినవారిపల్లి సర్పంచు, డాక్టర్ కిషోర్‌రెడ్డి, ముత్యాలరావు, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేషక ఎమార్, పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఈఓలు అక్కమ్మ, విశ్వేశ్వరి, రాచేపల్లి, శింగనమల, సలకంచెరువు, ఉల్లికల్లు రైతు సేవా కేంద్రం అధికారులు నాగశేషు, రాజేశ్వరి, పవన్‌కుమార్, విజయ్, ఫయా జ్, రమాదేవి, సంధ్యరాణి, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి టెక్నాలజీని మంచి కోసం వినియోగించి ఉన్నత స్థాయికి ఎదగాలి
### - బెస్త సేవా సంఘం జిల్లా నేతలు పిలుపు
### - ఘనంగా భీష్మ ప్రతిభా పురస్కారాల ప్రధానకార్యక్రమం

ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులతో బెస్త సంఘం జిల్లా నేతలు

ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 8 ప్రభాతవార్తబ్యూరో

ప్రతి విద్యార్థి టెక్నాలజీని అందుపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలంటే చదువు ఒక్కటే మూలాధారమని జిల్లా బెస్త సేవా సంఘం నేతలు పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్లో ఆదివారం జిల్లా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో" భీష్మ" ప్రతిభా పురస్కారాల ప్రధానం కార్యక్రమం జరిగింది. బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 30 మంది పదవ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరములలో, అత్యుత్తమ మార్కులు సాధించిన బెస్త విద్యార్థినీ విద్యార్థులకు" భీష్మ" ప్రతిభా పురస్కారాలు శాలువ, మెమెంటో అందజేశారు.

ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ.. అణగారిన బెస్త కులానికి విద్య తప్ప మరో మార్గం లేదని, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో పూర్తిగా వెనకబడి ఉన్న మనం చదువుకోవడం ద్వారానే వాటిని అధిగమించవచ్చు అని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు సంస్కారం బాధ్యతలు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించుకోవాలే గాని దాని మోహంలో పడి చదివును అశ్రద్ధ చేయకూ డదని నేతలు విద్యార్థులకు సలహా ఇచ్చారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరాల్సిన అవసరాన్ని తమ ప్రసంగాల ద్వారా బెస్త సేవా సంఘం నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, చంద్రబాబు,నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు, గంగాధర్, నాగేంద్ర, రమేష్, నారాయణస్వామి, గంగప్ప, ఎర్రి స్వామి, శివ శంకర్, గురు ప్రతాప్, బి ఏ శ్రీనివాసులు, శేషాద్రి, శంకర్, చేపలహరి, వెంకీ, శ్రీనివా సు లు, సురేష్ మల్లికార్జున, జయశంకర్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి
### - రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మరియు దళిత గిరిజన ప్రజా సంఘాలు డిమాండ్

నిరసనలు వ్యక్తం అవుతున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 8 ప్రభాతవార్త

నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు అనంతపురం దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సత్య సాయి జిల్లాలో రామగిరి మండలం ఓ గ్రామంలో దళిత మైనరు బాలికపై 14 మంది సామూహిక అత్యాచారం సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మరియు దళిత గిరిజన ప్రజా సంఘాల నేతలు పేర్కొన్నారు.

ఈ సంఘటనకు పాల్పడిన నింది తులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశారు. తండ్రి లేని దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేస్తూ ఆ వీడియోలు వైరల్ చేస్తూ ఒకరి తర్వాత ఒకరు అత్యాచారం చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మార్టరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న బండారు కుల్లా యప్ప, ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామచంద్ర, మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, ఆర్‌పిఎస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు జీవి ఉజ్వల్, చిన్న ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ, ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగు రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షుడు బండారు చంద్ర, యువసేన అధ్యక్షులు బాసాని శీను, అప్ప కమిటీ జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి, లింగమ య్య, ఎమ్మార్పీఎస్ నాయకు లు బండారు హనుమంతు, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకాష్, మారుతి, ఓబుల్ రాజు, మల్లికార్జున, మణికం ఠ, అశ్వత్, ఫైట్ ఫర్ రైట్ ఆర్టిఐ కెపి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ శవం"వివరాల్ని కనుగొన్న కూడేరు పోలీసులు

హత్యకు గురైన తన్మయి ఫైల్ ఫోటో

మాట్లాడుతున్న సిఐ రాజు

కూడేరు, జూన్ 8 ప్రభాతవార్త

మండలం పరిధిలోని ఎన్.సి.సి నగర్ సమీపంలోని శనివారం గుర్తుతెలియని మహిళ శవం కనుగొన్న విషయం తెలిసినదే. ఆదివారం కూడేరు సిఐ రాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి యందు పోస్టుమార్టం చేయించి అమ్మాయి వివరాలు సిఐ రాజు విలేకరులకు తెలియజేశారు, నిన్నటి దినం అనగా శనివారం గుర్తుతెలియని అమ్మాయి శవం వివరాలు తెలియజేశారు. జూన్ 4వ తేదీ మిస్సింగ్ కేస్ అనంతపురం పట్టణములో వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అమ్మాయి కనబడట్లేదని తల్లిదండ్రులు కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు. అమ్మాయి అనంతపురం టీవీ నగర్ కాలనీకి సంబంధించిన అమ్మాయిని మృతి చెందిన అమ్మాయి పేరు ఏరికిల తన్మియ అమ్మాయి ఇంటర్, సెకండియర్ చదువుతున్నట్లు వయసు 20 సంవత్సరాలు అమ్మాయి చేతికి బ్రాస్ లైట్, కాలుకు నల్లపూసలగుర్తించి మృతి చెందిన తన్మయి తల్లిదండ్రులు ఆవేదన చెందారు. అమ్మాయి మరణమునకు కారణం అమ్మాయిని ప్రేమించిన వారిపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. అమ్మాయి తల్లిదండ్రులు తెలిపిన కంప్లైంట్ ద్వారా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రాజు విలేకరులకు తెలియజేశారు.

## ప్రముఖ ఛానల్‌తో పాటు ఆ జర్నలిస్టులపై చర్యలు తీసుకోండి
### - పోలీసులకు ఫిర్యాదు చేసిన రాప్తాడు తెలుగు మహిళలు..
### - మహిళల్ని అవమానించిన వారికి కచ్చితంగా బుద్ధి చెబుతామన్న మహిళలు

నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

రాప్తాడు, జూన్ 8 ప్రభాతవార్త

ప్రముఖ ఛానల్‌లో అమరావతి మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రాప్తాడు నియోజకవర్గ తెలుగు మహిళలు.. రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అమరావతి మహిళల్ని కించపరిచారంటూ తెలుగు మహిళలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆ పత్రిక జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు, విశ్లేషకుడు కృష్ణంరాజులు చేసిన అనుచిత వ్యాఖ్యల గురించి వివరించారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ఛానల్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న ఈ ఇద్దరు తీవ్ర వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది కేవలం ఆ ప్రాంత మహిళలకే కాకుండా మొత్తం రాష్ట్రంలో ఉన్న మహిళల్ని కించపరి చేలా ఉందని వారన్నారు. కొమ్మినేనితోపాటు కృష్ణంరాజుల మీద కేసులు నమోదు చేయాలన్నారు. ఛానల్ నిర్వహిస్తున్న భారతి రెడ్డిపై కూడా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత శనివారం ఉదయం లైవ్ డిబేట్లో నోరుపారేసుకున్నారు. అమరావతిని ఏ విధంగా సెక్స్ వర్కర్లకు నిలయం వ్యాఖ్యానిస్తారని ప్రశ్నించారు. సాటి మహిళలను అగౌరవపరుస్తుంటే ఖండించకుండా ఉన్నందుకు భారతిరెడ్డి కూడా బాధ్యురాలేనని, ఆమె కూడా మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఐదేళ్లు అమరావతి ఉద్యమం చేసి వైసీపీకి 11 సీట్లు మాత్రమే వచ్చేటట్టు చేసి సత్తా చాటామని, ఇప్పుడు చానల్ మూసే వరకు మరో ఉద్యమం చేపడతామని మహిళలు ప్రకటించారు. కొమ్మినేని, కృష్ణంరాజుతో పాటు భారతి రెడ్డిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆ ఛానల్ ప్రసారాలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి
### - నిజ నిర్ధారణ కమిటీ డిమాండ్

: నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 8 ప్రభాతవార్త

దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నిజ నిర్ధారణ కమిటీ నాయకులు సాకే హరి, కుల్లాయప్ప, సురేష్, పసులూరి ఓబులేసు, బికేఎస్ ఆనంద్, కదిరిప్ప, సుగామంచి శ్రీనివాసులు, నరేష్,హరినాథ్ రెడ్డిలు డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మైనర్ బాలికపై జరిగిన దారుణ దుశ్చర్య ఖండిస్తూ మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజనుల మహిళలు బాలికలపై జరుగుతున్న అత్యాచార సంఘటనలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. అలాగే రామగిరి మండలం ఏడుగుర్రాల పల్లిలో దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. తండ్రి చనిపోయి తల్లికి మతిస్థిమితం లేక అనాధగా బతుకుతున్న బాలికపై కామందులు కర్కశంగా ప్రవర్తించారని మండిపడ్డారు. దళిత మహిళ హోం శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఎస్సీ, ఎస్టీల మహిళలకు బాలికలకు భద్రత కరువైందన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగమంటే దళితులపై గ్యాంగ్ రేప్‌లు హత్యలు, దాడులు, దౌర్జన్యాలు చేయడమేనా అంటూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అత్యాచారానికి గురైన కుటుంబానికి అన్ని రకాల న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటూ పోరాడుతా మన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ,వన్నూరు స్వామి, దావీదు, ఎర్రి స్వామి, రాకెట్ల సూర్య నారాయణ, రామ్మోహన్ తదితరలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్స్ పాల్ గా కెవివి సత్యనారాయణ నియామకం

అనంతపురం వైద్యం జూన్ 8 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా గుంటూరు మెడికల్ కళాశాల న్యూరో సర్జరీ ప్రొఫెసర్ కె వి వి సత్యనారాయణ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న మాణిక్య రావును ఒంగోలు జిజిహెచ్ సూపరింటెం డెంట్ గా బదిలీ చేశారు. ఆయనతో పాటు అనంతపురం జిజిహెచ్ సూప రింటెం డెంట్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావును కడప జిజిహెచ్ సూపరింటెండెం ట్‌గా బదలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు

## ఎమ్మెల్సీని సన్మానించిన కాపు సంఘం నాయకులు

సోమూ వీర్రాజును సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం జూన్ 8 ప్రభాతవాఅనంతపురం నగర పర్యటనకు వచ్చిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోమా వీర్రాజును అనంతపురం జిల్లాకు చెందిన కాపు సంఘం నాయ కులు ఆయనను సన్మానించారు. ఆదివారం నగరంలోని ప్రైవేట్ హోటల్లో జరిగిన ఎమ్మెల్సీ గా వీర్రాజు రెండవసారి ఎన్నిక కావ డం పట్ల సంతోషాన్ని వ్యక్తం చే స్తూ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాపు సంఘం నా యకులు ఆయనను గజమాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్ర మం లో పాలొన్న కాపు నాడు అనంతపురం పార్లమెంట్ యువజన సంఘం ఆధ్ యక్షులు కోళ్ల తేజ కుమార్, పేరూరు మహాలక్ష్మి, గాజుల అదెన్న, భవా ని రవికుమార్ లక్ష్మీపతి,నార్పల సాయి వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## మిస్సయిన ఐదుగురు చిన్నారులను గంట వ్యవధిలో అప్పగించిన రూరల్ పోలీసులు.

పిల్లలతో సీఐ శేఖర్, కానిస్టేబుల్.

అనంతపురం రూరల్, జూన్ 08 ప్రభాతవార్త: అనంత రూరల్ మండలం ఏ నారాయణపురం పంచాయతీ బసవ తారకం కాలనీకి చెందిన లక్ష్మిదేవి తన 9 సంవత్సరాల కూతురు లాస్య కన్పించడం లేదని అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ లో ఆదివారం మధ్యహ్నం ఫిర్యాదు చేయడంతో సి.ఐ శేఖర్ వెంటనే స్పందించారు. తన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. సదరు చిన్నారి కోసం వెదికేందుకు మొదలు పెట్టిన పోలీసులకు మరో నలుగురుమధు,ప్రభు, సుధీర్ , కుట్టీ లు మిస్సయినట్లు గుర్తించారు. వీరందరి కోసం గాలింపు చర్యలు చేపట్టి గంట వ్యవధిలోవెతికిపట్టుకున్నారు. ఈ ఐదుగురు చిన్నారులను వారి తల్లిదండ్రులకు సి.ఐ శేఖర్ అప్పగించారు.

## డీఈఓ ఆఫీస్ ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 8 ప్రభాతవార

ఎస్‌జిటిల కౌన్సిలింగ్ మ్యానువల్‌గానే జరపాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ.. ఎస్‌జిటిలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలింగ్ మాన్యూవల్‌గానే జరపాలన్నారు. ప్రమోషన్ వేకెన్సీలను తరువాత వారితో ఫిల్ అప్ చేయాలన్నారు. ఎస్‌జిటిల గ్రీవెన్సెస్ పరిష్కారం చేసిన తరువాత కౌన్సిలింగ్ జరపాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ధర్నా శిబిరం వద్దకు వచ్చి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు వైఎస్ఆర్‌టిఎ నాయకులు ఎస్.నాగిరెడ్డి, ఎపిపిటిఎ గోపాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పిఆర్‌టియు శ్రీనివాస్ నాయక్, ప్రసాద్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి ఎపిటిఎఫ్ 19938, గోవిందరాజులు, లింగామయ్య, రమణారెడ్డి, రామాంజి నేయులు, ఎర్రిస్వామి , సూర్య నారాయణ, శ్రీనివాసులు, శివానంద్ రెడ్డి, శివయ్య, రవీంద్ర నాయక్, జయరాం నాయక్, రామాంజినేయులు, మర్రిస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూన్ 8 ప్రభాతవార్త

ఈనెల 9వ షైనింగ్ స్టార్స్ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని మూడో రోడ్డు లో ఉన్న జి ఆర్ గార్డెన్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువులో విద్యార్థులను ప్రోత్సహిం చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఇందుకు పదో తరగతి విద్యార్థులు 184 మంది, ఇంటర్మీడియట్ విద్యార్థుల 35 మంది ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 వేలు నగదు పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఆయా స్కూల్స్ యూనిఫాంతో ఉదయం 9 గంటల లోపు వేదిక వద్దకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా రావాలని, వీళ్ళందరికీ భోజనం వసతి కూడా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ హాజరవుతారన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నీటి సమస్యను పరిస్కరించిన ఎంపిడిఓ

బోరు వేస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, జూన్ 8 ప్రభాతవార్త

ఎన్ పి కుంట మండలం వెస్ట్ నడుంపల్లి గ్రామపంచాయతీ మజరా గ్రామం తాటిమని గుంత గ్రామంలో ఉన్న ఒక త్రాగునీటి బోరు కాలిపోయినందున దాన్ని రివైండింగ్ నిమిత్తం మెకానిక్‌కు పంపడమైనదని ఎంపిడిఓ తెలిపారు. మెకానిక్ వద్ద రివైండింగ్ ఆలస్యమైనది 06/06/2025 తేదీన మోటర్ రివైండింగ్ చేయించి దింపడానికి ప్రయత్నించగా రెండు పైపులు మాత్రమే దిగినాయి. మిగతా పైపులు దిగలేదు కారణం ఎవరో బోర్ గుంతలో రాళ్లు వేయడం ద్వారా ఆ పని జరిగిందన్నారు. తరువాత మోటర్ దింపడానికి వీలుకానందన బోరు బండి తెచ్చి ఫ్లషింగ్ చేయించి రీ బోర్‌కు ప్రయత్నం చేయగా 220 అడుగులు మాత్రమే బోరు దిగినది తరువాత బోరు దిగలేదు. గ్రామస్తుల కోరిక మేరకు ప్రక్కన వేరే పాయింట్ పెట్టి 600 అడుగులు క్రొత్త బోరు డ్రిల్ చేయడం జరిగింది. అక్కడ తగినన్ని నీళ్లు లభించలేదు అందువలన పాత బోర్ లోనే మోటార్ బిగించి తాగునీటిని సరఫరా చేయడం జరిగిందని ఎంపిడిఓ తెలిపారు. ప్రస్తుతానికి నీటి సమస్య పరిష్కరించడమైందని ఎంపిడిఓ తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం

కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం శింగనమల వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా శాంతిరామ్ ఐ ఆసుపత్రి వారు ఉచిత కంటి ఆసుపత్రి శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ కందూరు సుబ్బరామయ్య, అచ్చుత నాగేంద్ర గుప్తా, పి.చంద్రశేఖర్, మురళీ, రంగస్వామి, శంకర్ గుప్తా, జొన్నలగడ్డ శేషయ్య, పార్థసారధి, ఆదిశేషయ్య, బి.నాగరాజు, లక్ష్మినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన బండారు లీలావతి

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న బండారు లీలావతి

శింగనమల, జూన్ 8 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం తిమ్మంపేట గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి శింగనమల టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ.. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆమె కోరారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి

## భక్తిశ్రద్ధలతో ముస్తఫా షా ఖాదర్‌వలిస్వామి ఉరుసు

ముస్తఫా షా ఖాదర్‌వలి దర్గా

యాడికి, జూన్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జామియా మసీదు సమీపంలో వెలసిన ముస్తఫా షా ఖాదర్‌వలిస్వామి ఉరుసు మహోత్సవ కార్యక్రమం శనివారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. స్వామివారి గంధమును శనివారం దర్గా వీధిలోని నబి రసూల్ ఇంటి వద్ద నుండి భక్

04ATP08_04ATP08.qxd 08-06-2025 PM 11:41 Page 1



# జగన్ పాలనలో వ్యవస్థలు విధ్వంసం

## - సమయపాలన పాటించి అన్ని వర్గాలు సహకరించాలి - సూపర్ సిక్స్ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తాం - ఏడాది పాలనపై ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 8 ప్రభాతవార్త

గత వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, వ్యవస్థలు ధ్వంసం అయ్యాయని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుభవం, దూర దృష్టితో తిరిగి అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కదిరి నియోజకవర్గంలో సంవతసర్ల కాలంలో సంఘ విద్రోహ శక్తులకు భూ కబ్జాదారులకు రియల్ ఎస్టేట్‌లో మోసాలు చేసిన వారికి దళారులకు భయం పట్టుకుందని, మధ్య తరగతి ప్రజలకు మాత్రం కూటమి పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఏపిలో ఎక ఒకడా లేని పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశాలను నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించామన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. తనకి ఆస్తులు పెంచుకోవాలని ఆలోచన లేదని, తాను ఒకవేళ ఇల్లు కట్టిన బంధు ప్రీతికి, ప్రైవేట్ వ్యక్తులకు చెల్లకుండా, తన దంపతులు అనంతరం నరసింహస్వామికి వీలునామా రాసిస్తానన్నారు. ముఖ్యంగా తాను కూడా సాధారణ మానవుడినేనని, తనకు విశ్రాంతి అవసరమని అందరూ తెలుసుకో వాలన్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సాయంత్రం 5:00 నుంచి 7:00 గంటల వరకు ప్రజలకు పార్టీ కార్యకర్తలకు వారి సమస్యల పరిష్కారానికి స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురు, శుక్ర, శనివారాల్లో వార్డుల్లోనూ, వివిధ మండలాల పరిధిలోని గ్రామాల్లో పర్యటించి, కార్యకర్తలు, ప్రజల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గమనించి తనకు సహకరించాలని ఆయన హితవు పలికారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా తనకు అధికారం ఇచ్చిన ప్రజలకు, సహకరించిన కార్యకర్తలు, నాయకులకు ఎమ్మెల్యే కందికుంట ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

# రైతుల శ్రేయస్సు కోసం అంకిత భావంతో పనిచెస్తా

## మార్కెట్ యార్డ్ చైర్మెన్ హనుమంతరెడ్డి

రాయదుర్గం జూన్ 08 ప్రభాతవార్త

రాయదుర్గం ఏమ్మెల్యే కాల్వ శ్రీ నివాసులు నా నమ్మకం ఉంచి మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి ఇచ్చి నన్ను ప్రోత్సహం చి నందుకు జీవితాంతం రుణపడి ఉంటానని నూతన చైర్మెన్ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రమాణ స్వకా రం సందర్భంగా ఆయన మాట్లాడు తూ నాకు ఇచ్చిన ఈ భాద్యతను రైతులు కోసం అంకితభావంతో పనిచేస్తాన్నానురు మా నాయకుడు కాల్వ శ్రీనివాసులు నమ్మిన కార్యకర్తకు న్యాయం చేస్తా డు అనడానికి నేనే ఉదాహరణ అన్నారు పార్టీ కోసం 15ఏళ్ళ గా చిత్త శుద్ధితో పనిచేసాన్ని అన్నారు

మాట్లాడుతున్న నూతన చైర్మెన్ హనుమంతరెడ్డి

# భట్రాజుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎల్లమరాజు బాలాజీ

అనంతపురం జూన్ 8 ప్రభాతవార్త

భట్రాజుల సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడుగా ఎల్లమరాజు బాలాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక శారదానగర్‌లోని వివేకానంద ధ్యాన మందిరం భట్రాజు కళ్యాణమండపంలో సంఘం సీనియర్ నాయకులు అక్కిరాజు సుధాకర్‌రాజు, మాజీ వైస్ చైర్మన్ ఉపేంద్ర నారాయణరాజు, ప్రస్తుత అధ్యక్షుడు అక్కిరాజు నాగరాజు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి ఉమ్మడి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా జనరల్ సెక్రటరీగా బట్టు మనోహర్‌కుమార్, ట్రెజరర్‌గా అక్కిరాజు మారుతిరాజు, ఉపాధ్యక్షులుగా జి.సరోజమ్మ, ఎం.శ్రీనివాసవర్మ, బాలగిరి నాగభూషణ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అక్కిరాజు గోవిందరాజు, సహాయ కార్యదర్శులుగా రంగనాథం, అనసూయమ్మ, ఉపేంద్రం పుష్పావతమ్మలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకాన్ని వుంచి నాయకత్వం వహించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ, ఉమ్మడి జిల్లాల్లో వున్న భట్రాజుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

భట్రాజు సంఘం విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న నాయకులు

# ప్లాస్టిక్ వినియోగదారులపై రూ.1.12లక్షలు అపరాధ రుసుం

## - విక్రయ, వినియోగదారులపై నిరంతర దాడులు నిర్వహిస్తాం - కమిషనర్ బాలస్వామి

అనంతపురం జూన్ 8 ప్రభాతవార్త

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగించే వ్యాపారస్తులపై దాడులు నిర్వహించి ఒక లక్షా 12వేల రూపాయలు అపరాధ రుసుంను అధికార యంత్రాంగం విధించారు. ఆదివారం కమిషనర్‌తో పాటు డిప్యూటి కమిషనర్ డాక్టర్ పావని, ఎస్ఈ చంద్రశేఖర్‌లు పర్యవేక్షణలో శానిటేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇందులో భాగంగా లెక్చరర్స్ కాలనీలోని నాలుగు చికెన్ సెంటర్లను తనిఖీ చేయగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నందున షాపుల నిర్వాహకులకు ఒక్కొక్కరికి రూ.2,500లు అపరాధ రుసుం విధించారు. అదేవిధంగా పాతవూరు మటన్ మార్కెట్, రాణీనగర్, ఒకటవ రోడ్డు నుంచి ఆరవ రోడ్డు వరకు ఆయా షాపులను సందర్శించి ప్లాస్టిక్ వినియోగించేవారిపై ఒక లక్షా 2వేల రూపాయలు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ వినియోగ, విక్రయదారులపై నిరంతరం దాడులు నిర్వహిస్తామని, కావున వ్యాపారస్తులు, విక్రయదారులు ప్లాస్టిక్‌ను పూర్తిగా పారద్రోలడానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

షాపుల నిర్వాహకులకు అపరాధ రుసుం విధిస్తున్న డిప్యూటి కమిషనర్, చిత్రంలో కమిషనర్ తదితరులు

# మానవత్వాన్ని చాటిన జనసేనపార్టీ

## - ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి

## - కుమారుని మృతదేహం ఖననం కోసం తల్లికి రూ.10 వేల ఆర్థిక సహాయం

పామిడి, జూన్ 08 ప్రభాతవార్త

మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలుస్తూ ఆదుకోవాల్సిన సాటి మనిషి తాను బాగుంటే చాలు ఎవరు ఎలా పోతే మాకేంటి అనుకునే ఈ రోజుల్లో పవన్‌కళ్యాన్ మాకు ఆదర్శం స్ఫూరిదాత అంటున్న జనసైనికులు పట్టణానికి చెందిన ఓ నిరుపేద వృద్ధురాలు తన కుమారుడు మరణించటంతో ఖననం చేసేందుకు డబ్బులేక రోడ్డుపైకొచ్చి తన రెండు చేతులను జోడించి డబ్బులివ్వాలని కొందరిని అడుక్కుంటున్న దృశ్యాన్ని చూసి చలించిన వారు ఆమె వద్దకెళ్ళి ఎవరినీ డబ్బు అడగవద్దు వీరు ఇంటికెళ్ళండి మేము అండగా ఉంటామంటూ భరోసా కల్పించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న వైనం ఆదివారం పామిడి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పామిడి మేజర్ గ్రామపంచాయతీ పరిదిలోని 10వ వార్డులో నివాసం ఉంటున్న లక్ష్మమ్మ కుమరుడు బోయ పాండు కిడ్నీ వ్యాధితో సతమతమవుతూ మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావటంతో మృతి చెందిన కుమారుడి మృతదేహాన్ని ఖననం చేసేందుకు డబ్బులివ్వాలని కొందరిని అడుగుతుండటాన్ని గమనించిన జనసేనపార్టీ నాయకులు కత్తిమల సుబ్బు, అడ్వకేట్ సతీష్, రాము, లాలుస్వామి, శరత్, జమీర్, షేక్షావలి, సలీం, రోషన్‌లు మీ ఇళ్ళు ఎక్కడంటూ ఆమెతో పాటు వెళ్ళున వారంతా బోయ పాండు మృతదేహాన్ని సందర్శంచి నివాళులు అర్పించి ఖననం కోసం ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా విలువలను పెంపొందించటం గమ నార్హం. జనసేన పార్టీ నాయకుల గొప్ప మనసుకు మృతుడి తల్లి లక్ష్మమ్మ చేతులెత్తి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలుపుకోవటం అక్కడున్న వారి మనసులను కలచివేసింది. ఈసందర్భంగా జనసేనపార్టీ నాయకులు కత్తిమల సుబ్బు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ సేవా కార్యక్రమాలను చేపడు తూ తోటి వారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తూనే రాష్ట్రా భివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం పాటుపడు తున్నారని తెలిపా రు. జీవితంలో ఎంత సంపాది ంచాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత దేవునికి సామాజిక సేవకు విని వియోగిస్తే పుణ్యఫలం సిద్ది ంచి మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందని తద్వార దేవుని కృప మనపై ఉంటుం దన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని కోరారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న జనసేనపార్టీ నాయకులు.

# శ్రీ చౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, జూన్ 8 ప్రభాతవార్త

తనకల్లు మండలం చీకటివానపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం జరిగిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామంలోను దేవాలయాలు వుండాలని దేవుని ప్రతిమను పూజించి మనశ్శాంతి పొందాలన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఎదురు కాకూడదని దైవభక్తితో వుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి, కావాడి ప్రవీణ్‌కుమార్, నాగభూ షణ, మండల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మరింత చేరువలో ..

## - ఫకృద్దీన్ విజ్ఞాన్ ఇంటర్ కళాశాల సేవలు - నీట్, ఐఐటి, జెఇఇ మెయిన్స్ కోర్సులకు ప్రముఖ నేషనల్ ఇన్స్‌ట్యూట్ నిపుణులచే విద్యాబోధన - ప్రతిభగల పేద విద్యార్థులకు నావంతు చేయూతనందిస్తా

## - పాఠశాల డైరెక్టర్ మారదానికుంట ఫకృద్దీన్

వివిధ నేషనల్ ఇన్స్‌ట్యూట్ ల నుంచి వచ్చిన నిపుణులు

విజ్ఞాన్ పాఠశాల భవనం

పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఫకృద్దీన్

కదిరి, జూన్ 8 ప్రభాతవార్త

కృషి, పట్టుదల, మొక్కవోని ఆత్మవిశ్వాసం, అంకుటిత దీక్ష వరుడు విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ ఠశాల డైరెక్టర్ మారదానికుంట ఫకృద్దీన్ నగర, పట్టణాలకు ఏ మాత్రం తీసిపోకుండా, ఎక్కడా రాజీ పడకుండా అన్ని కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడేలా గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన, నాణ్యమైన విద్యను విద్యార్థిని విద్యార్థులకు అందించడానికి ఆయన కంకనం కట్టుకున్నారు. ఎంతో వ్యయ, ప్రయాసాలకోర్చి, ఓడి చెరువు మండలంలో ఐఐటి, నీట్, జెఇఇ మెయిన్స్ వంటి సాంకేతిక విద్యాకోర్టుల కోసం విద్యార్థిని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఇక్కడ కార్పోరేట్, ఇంటర్ కళాశాలను తనదైన శైలిలో ఏర్పాటు చేయడంలో ఆయన శాయా శక్తుల కృషి చేసి స్థానికంగా కొంగొట్టు రూపురేఖలతో నెలకొల్పడంలో విజయం సాధించారు.

ఏపిలోని ప్రముఖ కార్పోరేట్, ప్రైవట్ విద్యా సంస్థలకు ధీటుగా 30 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థిని విద్యార్థులకు విశిష్ట విద్యను అందిస్తున్న ప్రముఖ విద్యా సంస్థ ఫకృద్దీన్ విజ్ఞాన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఎస్‌విడి జూనియర్ క ళాశాలలో సరికొత్త ఒరవడితో వినూత్న పంతాలో పేద విద్యార్థులకు దూరం కాకూడదన్న లక్ష్యంతో విద్యార్థిని విద్యార్థులకు విద్యను అందించడానికి తన శాయా శక్తుల కృషి చేసి ఇక్కడి గ్రామీణ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దడానికి ఫఖృద్దీన్ నడుం బిగించారు. ఇందులో భాగంగానే ఎస్‌విబి జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం లక్షలు ఖర్చు పెట్టి ( ఏసి రూములు, డిజిటల్ క్లాసులు, డిజిటల్ బోర్డులు, డిజిటల్ లైబ్ర ేరీ) వంటి సదుపాయాలు కార్పోరేట్‌కు ధృటుగా కల్పిస్తూ జెఈఈ, ఐఐటి, నీట్ వంటి కోర్సుల కోసం నేషనల్ యూనివర్సిటీ ఐఐటి అకాడమిలలో పని చేసిన నిపుణులను ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తన దైన మార్కును చూపించి ప్రత్యేకమైన విద్యాబోనద చేయించడానికి నిరంతరాయంగా శ్రమిస్తున్నారు. ప్రముఖ నేషనల్ ఇన్స్‌ట్యూట్ అయిన భువనేశ్వర్ ఐఐటిలో గణితంలో మాస్టర్ డిగ్రీ చదివి ఆరితేరిన నిపుణులైన మోహిత్‌కుమార్ సిన్హా విద్యార్థిని విద్యార్థులకు గణితంలో మంచి మెలుకువలు నేర్పించడంలో ఆరితేరిన ఘనుడు, ఇతను గతంలో ఐఐటి ఫ్యాకల్టీ, ఫిట్జి చెన్నైలో విధులు నిర్వహించేవాడు. అలాగే ఫిజిక్స్‌లో ఐఐటి భువనేశ్వర్ ఇన్స్‌ట్యూట్‌లో ఎంఎస్‌సి విద్యనభ్యసించిన నరసింహ గతంలో ఐఐటి ఫ్యాకల్టీ నారాయణ హైదరాబాద్‌లో విధులు నిర్వహించిన సమర్థుడు. మరో ఫ్యాకల్టీ హృతుంజిజ కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ ఐసిటి ముంబాయిలో చదివి ఐఐటి ఫ్యాకల్టీ అర్జున్ అకాడమి బెంగుళూరులో విధులు నిర్వహించారు. ఇతను కెమిస్ట్రీలో ప్రతిభ పాఠవాలు నేర్పింగల సమర్థుడు. నేషనల్ ఇన్స్‌ట్యూట్‌లో పని చేసే ఫకృద్దీన్ ఇంటర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను అందించడానికి నిపుణులను తీసుకొచ్చి ఓడి చెరువు, అమడగూరు, నల్లమాడ, ప్రాంత ప్రతిభ గల పేద, మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇక్కడ ఏర్పాటు చేసిన కార్పోరేట్ కళాశాలలో ఏర్పాటు చేసిన మంచి భవిష్యత్తుకు బాటలు వేయడంలో చక్కటి వేదిక అవుతుందనడంలో ఏ మాత్రం అతియోశక్తి లేదు.

# గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే

## - త్రైత సిద్ధాంత భగవద్గీతయే శ్రీకృష్ణుని నిజ బోధ

రాప్తాడు, జూన్ 8 ప్రభాతవార్త

శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు, వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల సందర్భంగా "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" అనంతపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాలచెర్ల, బోగినేపల్లి గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువు గు"ణాతీతుడు అలాగే "రూ"పవర్జితుడు, గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి గురు అన్నారు ఇంకా "గుంద్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు" అని చెప్పవచ్చు. ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు (శ్రీకృష్ణుడు)గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటాము, పూర్వము "గురువు గుంద్రాయి లాంటి వాడు" సామెతగా అనెడి వారు, ఆది అంత్యము లేని గుంద్రాయి కి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు అని అన్నారు, దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి ఆషాడ మాసం లో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడని మాత్రమే జగద్గురువుగా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాస మితి ఇందూ జ్ఞాన వేదిక అనంతపురం కమిటీ అధ్యక్షుడు సభ్యులు మల్లికా ర్జున, రామిరెడ్డి, నాగిరెడ్డి, చిరంజీవి, నాగేశ్వరీ, నాగమణి, పద్మావతి, పాలాక్షి, రామకృష్ణ, లక్ష్మిదేవి, లక్ష్మి, నారయణమ్మలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

# .తిమ్మంపేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## 9మందికి తీవ్ర గాయాలు, నలుగురి పరిస్థితి విషమం...

గార్లదిన్నె జూన్ 08 ప్రభాతవార్త :

అనంతపురం జిల్లాలోని శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలం తిమ్మంపేట వద్ద44 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళా కూలి మృతి చెందగా.. దాదాపు 9 మంది కూలీలకు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు..

గార్లదిన్నె మండలంలోని కల్లూరు,ఎగువపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 35మంది కూలీలు ఆత్మకూరు మండలం సిద్ధరాంపురం గ్రామానికి చీనీ కాయలుకోయడానికి వెళ్లారు.చీనీ కాయలు కోయడం పని ముగించుకుని తమ ఊర్లకు బయలుదేరడానికి బొలెరో వాహనం ఎక్కారు.తిమ్మంపేటవద్ద 44వ జాతీయ రహదారి పై లారీని ఓవర్టేక్ చేయబోయి బొలెరో గూడ్స్ వెహికల్ ఐచర్ వాహనాన్ని ఒక్కసారిగా ఢీకోంది..ఈ ప్రమాదంలో మంగమ్మ అనే మహిళా కూలి అక్కడికక్కడే మృతి.ఓవర్టేక్ చేయబోయి ఐచర్ వాహనాన్ని ఢీకొనడంతో కూలీలంతా చెల్లాచెదురుగా, అపస్మారక స్థితిలోపడిపోయారు..వీరిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటనకు సంబంధించి గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# రాష్ట్ర ప్రజలకు మహిళలకు క్షమాపణ చెప్పాలి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 8 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధినేత రాష్ట్ర ప్రజలకు, మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎ మ్మెల్యే బండారు శ్రావణిశ్రీ డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అమరావతిలో భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లో మహిళ రైతుల పట్ల జరిగిన అసభ్య వ్యాఖ్యలు, మర్యాద లేని వ్యాఖ్యానాలు ఉన్నాయని అన్నారు.

ఇలాంటి వ్యాఖ్యలతో రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలను తీవ్రంగా అవమానించారని ఆమె మండి పడ్డారు. శాతవాహనుల రాజధానిగా ప్రతిసిద్ధి గాంచిన అమరావతిపై ఆచార్య నాగార్జు నుడి వంటి ప్రపంచ గురువులు విశ్వ విద్యాలయం నడిపిన పవిత్ర భూమిపై జగన్ చేస్తున్న దుష్ప్రచారం విడ్డూరంగా ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశా రు. ప్రముఖ ఛానెల్‌లో జరిగిన డిబెట్‌లో అమరావతి వేశ్యల రాజధాని అం టూ ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇది తెలుగు మహిళలు అందరిపై చేసిన దుర్వాఖ్య ప్రయోగ ంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే పరి మితం చేసినా వైఎస్ఆర్‌సిపికి ఇంకా బుద్ధి రాలే దంటే ప్రజలను ఎంత అవమాన పరుస్తున్నా రం టే స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రజల దృష్టి ని మరల్చేందుకు జగన్ చేస్తున్న రాజకీయాలను ప్రజ లు గమనిస్తున్నారని ఇక సహించబోమన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వంతో పాటు మహిళ కమిషన్ ఎస్సీ కమిషన్ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజా స్వామ్య వాధులు ఈ తీరును ఖండించాలని ఆమె కోరారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయడంలో జాప్యం ఎందుకు..?

(మొదటి పేజీ తరువాయి )

ఎన్నడూ ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్య జటిలమైందన్నారు. ఆర్డీటీ సంస్థ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో అనేక గ్రామాల్లో సేవలు అందిస్తోందని చెప్పారు. 55 ఏళ్లుగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు మరువలేనివన్నారు. నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీకి విదేశీ సంస్థల నుంచి విరాళాలే కీలకమని తెలిపారు. ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్‌కు ఆటంకాలు కలగడం వల్ల ఎంతో మంది పేదలకు నష్టం కలుగుతోందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ సెట్ నిలిచిపోవడంతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను చేరువ చేసే కార్యక్రమం నలిచిపోయిందని తెలిపారు. ఇతర సేవలపై కూడా ప్రభావం పడుతోందని.. రెండు నెలలుగా ఆర్డీటీ కోసం ఆందోళనలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఆర్డీటీ సంస్థ తన సేవలను మొదటగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రారంభించిందని, అందుకే మాజీ ఎంపీ రంగయ్య జూన్ 4వ తేదీన కళ్యాణ్ దుర్గం నియోకజవర్గంలో ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించారని స్పష్టం చేశారు. మొదట్లో అధికార పార్టీ నేతలు ఆటంకాలు కలిగించినా ప్రజల మద్దతుతో ఈరోజు నిరాటంకంగా పాదయాత్ర కొనసాగుతోందని చెప్పారు. ఓడిపోయిన పార్టీ ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం ఆర్డీటీని వాడుకుంటోందని అధికార పార్టీ నేతలు తమపై విమర్శలు చేయడం తగదన్నారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉంటామని స్పష్టం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. టీడీపీ ప్రజాప్రతినిధులు, బీజేపీకి చెందిన మంత్రి ఉమ్మడి జిల్లాలో ఉన్నారని.. ఆర్డీటీ సమస్యను చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పడానికే వాళ్ల పరిమితం అవుతున్నారన్నారు. ఆర్డీటీకి రెన్యూవల్ సమస్య ప్రారంభం అయ్యాక రెండు సార్లు కేంద్ర హోం మంత్రిని చంద్రబాబు కలిశారని, ప్రధానిని కూడా ఒకసారి కలిశారన్నారు. నారా లోకేష్ కుటుంబ సమేతంగా ప్రధానిని కలిశారని గుర్తు చేశారు. ఇటీవల అమరావతి పనుల పునఃప్రారంభం సమయంలో కూడా రాష్ట్రానికి ప్రధాని వచ్చారని తెలిపారు. ఈ సమయాల్లో అసలు ఆర్డీటీ సమస్యను ఎందుకు చెప్పలేకపోయారని ప్రశ్నించారు. తమపై రాజకీయ విమర్శలు మాని కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఇదే తరుణంలో రాజకీయాలకు అతీతంగా పాదయాత్రలో అందరూ పాల్గొనవచ్చని సూచించారు. జిల్లా ప్రజలకు పోరాటం కొత్త కాదని, ఆర్డీటీ సమస్య పరిష్కారం అయ్యే వరకు వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.

# బదిలీల్లో టీచర్ల అక్రమాలు వెలుగులోకి...!

(మొదటి పేజీ తరువాయి )

వీవర్స్ కాలనీలోని ఎంపీపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ సి.ఎస్.ఎం.ఆసిఫ్ 14 పాయింట్లకు 22 పాయింట్లు వేసుకొని బదిలీల్లో దరగ్గ స్థానాలకు వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా దాదాపు 40 మంది టీచర్లు అక్రమంగా పాయింట్లు ఎక్కువ వేసుకొని బదిలీలో లబ్ది పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, వీరిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్-1938 జిల్లా కమిటీ శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబును కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసింది. అయితే బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన టీచర్లపై విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది తెలియాల్సి వుంది.

## ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం: డీఈవో ఎం.ప్రసాద్ బాబు

ప్రస్తుత బదిలీల్లో అక్రమంగా అదనంగా పాయింట్లు వేసుకున్న టీచర్లపైన, అలాగే స్పౌజ్ దుర్వినియో